

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 25-08-2026 | సంపుటి - 31 | సంచిక - 92 | రూ : 4 | పేజీలు: 8




## అనుకున్న దానికంటే ముందే జమిలి ఎన్నికలు

- వేగంగా మారుతున్న సమీకరణాలు
- 2029లోనే జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశాలు
- 99 శాతం మంది ప్రతిపాదనకు మద్దతిచ్చారన్న జేపీసీ ఛైర్మన్
- ముందుగా భావించిన 2034 కంటే ముందే నిర్వహణకు యోచన
- పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, చిదంబరం

ఢిల్లీ : దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై కీలక పరిణామం చోటుచేసుకుంది. ముందుగా అంచనా వేసిన 2034 కంటే ఐదేళ్ల ముందే, అంటే 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే జమిలి ఎన్నికలు నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రతిపాదనపై అధ్యయనం చేస్తున్న

తరువాయి 2లో

# తెలంగాణ ప్రజలను అవమానించడమే

## కేంద్రం నా అమెరికా పర్యటనను అడ్డుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

- గుజరాత్ సీఎంను అనుమతించి.. ఇక్కడి ముఖ్యమంత్రికి నిరాకరిస్తారా?
- ప్రధాని మోదీ పాక్ వెళ్లి బిర్యానీ తిని రావచ్చు.. మేం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా!
- కేంద్రం వైఖరిపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపాటు
- మంత్రి కొండా సురేఖ అంశం పై అధిష్ఠానానిదే తుది నిర్ణయమని వెల్లడి



హైదరాబాద్: అమెరికా పర్యటనకు గుజరాత్ సీఎంకు అనుమతిచ్చి.. తెలంగాణ ముఖ్యమంత్రికి నిరాకరించడమంటే..ఇది రేవంత్‌రెడ్డికి కాదు.. నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానం. రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర అన్యాయం'' అని ముఖ్యమంత్రి మండిపడ్డారు. సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''ప్రధాని మోదీ గుజరాతీగానే తప్ప.. భారత ప్రధానిగా వ్యవహరించడం లేదు. తెలంగాణ అంటే ఆయనకు చిన్న చూపు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు గుజరాతీ నాయకత్వం చేస్తున్న కుట్ర ఇది. మేమంతా కేంద్రం వైఖరిని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం. దీన్ని రాజకీయాలకు అతీతంగా తెలంగాణ సమాజమంతా ఖండించాలి. నా పర్యటనను అడ్డుకోవచ్చు కానీ.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్రం వైఖరిపై ధ్వజమెత్తారు.



*** ఆ రాజకీయ కారణమేమిటో ప్రధాని చెప్పాలి?**

''రాష్ట్రంలో విద్య, క్రీడలు, పెట్టుబడుల సాధనే లక్ష్యంగా విదేశీ పర్యటనకు కార్యాచరణ రూపొందించుకున్నాం. అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించాం. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా స్పష్టమైన ప్రణాళికలతో అడుగులేస్తున్నామని ఆ దరఖాస్తులో తెలియజేశాం. వారు 'రాజకీయపరమైన నిర్ణయాలతో పర్యటనను

తరువాయి 2లో

## ఫీజు బకాయిలపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి



- ఏసర్కారు రూ.15 వేల కోట్లు చెల్లించే వరకు పోరాటం
- భాజపా రాష్ట అధ్యక్షుడు రామచందర్‌రావు
- 'ఫీజుల బకాయి-బీజేపీ లడాయి' 48 గంటల నిరాహార దీక్ష ప్రారంభం

హైదరాబాద్: దేశమంతా తిరుగుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులను రెచ్చగొడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలంగాణకు వచ్చి ఇక్కడ ప్రభుత్వం బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సమాధానం చెప్పాలని

తరువాయి 2లో



## మండుతున్న ఉల్లిధరలు.. 'కందా ఎక్స్‌ప్రెస్'లు నడపాలని కేంద్రం నిర్ణయం

- దేశవ్యాప్తంగా కొండెక్కిన ఉల్లి ధరలు
- ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రైళ్ల ఏర్పాటు
- మహారాష్ట నుంచి ఢిల్లీ, చెన్నై వంటి నగరాలకు బఫర్ స్టాకుల తరలింపు
- సోమవారం నుంచి 'కందా ఎక్స్‌ప్రెస్' పేరుతో రైళ్ల సేవలు
- మహారాష్ట్రలో ఖరీఫ్ పంట తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం

2లో

## ఫ్లోరిడా తీరంలో అద్భుతం.. సముద్ర గర్భంలో 'క్యాసినో' నౌక!

- నౌకను అండర్‌వాటర్ క్యాసినో థీమ్‌తో ఆర్ట్ ప్రాజెక్టుగా మార్పు
- సముద్ర జీవులకు ఆవాసం, డైవర్లకు కొత్త పర్యాటక ఆకర్షణ
- లోపల పోకర్ టేబుళ్లు, స్లాట్ మెషీన్లు, భారీ సొరచేపల విగ్రహాలు




అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. గతంలో వ్యర్థాలను తరలించేందుకు వినియోగించిన 324 అడుగుల పొడవైన భారీ ట్యాంకర్‌ను ఉద్దేశపూర్వకంగా సముద్రంలో ముంచి, దానిని ఒక అద్భుతమైన కళాఖండంగా తీర్చిదిద్దారు. పొంపానో బీచ్ సమీపంలో మునిగిన ఈ నౌకకు 'లేడీ లక్' అని నామకరణం చేసి, నీటి అడుగున క్యాసినో థీమ్‌తో కూడిన ఒక కృత్రిమ పగడపు దిబ్బగా మార్చారు. స్థానిక కళాకారుడు డెన్నిస్ మెక్‌డొనాల్డ్ తన బృందంతో కలిసి కేవలం రెండు నెలల్లో స్వల్ప వ్యవధిలోనే ఈ నౌకకు సరికొత్త రూపునిచ్చారు. నౌక లోపల పోకర్ టేబుళ్లు, నకిలీ స్లాట్ మెషీన్లు, భారీ సొరచేపల విగ్రహాలు, ఒక జలకన్యతో పాటు పేకాట ఆడుతున్న ఆక్టోపస్ శిల్పాలను ఏర్పాటు చేశారు. నౌకలోని పాత వాల్వులు, స్ప్రింగులు వంటి విడిభాగాలనే ఈ శిల్పాల తయారీకి వినియోగించడం విశేషం. ఈ నౌక

తరువాయి 2లో

## పుతిన్‌తో జైశంకర్ భేటీ.. మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

- భారత్-రష్యా వాణిజ్యం ఈ ఏడాది పెరిగిందన్న పుతిన్
- త్వరలో జరిగే ఎస్‌సీవో సదస్సులో మోదీతో భేటీకి ఆసక్తి
- ఇంధనం, ఎరువులు, అణుశక్తి రంగాలపై కీలక చర్చలు



భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సోమవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పంపిన 'వ్యక్తిగత సందేశాన్ని' ఆయన పుతిన్‌కు అందజేశారు. అయితే ఆ 'పర్సనల్ మెసేజ్'లో ఏముందన్నది ఆయన వెల్లడించలేదు. ఈ సమావేశంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు లోతుగా చర్చించారు. భారత్‌రష్యా మధ్య వాణిజ్యం, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగిన 27వ అంతర్ ప్రభుత్వ కమిషన్ 'షిప్‌రెక్ పార్క్'లో అంతర్భాగం కాగా, ఇక్కడ మొత్తం 15 నౌకలు ఉన్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు సముద్ర జీవులకు కొత్త ఆవాసాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ఈ కృత్రిమ పగడపు దిబ్బ ఏర్పాటు ద్వారా సహజసిద్ధమైన పగడపు దిబ్బలపై

తరువాయి 2లో

## 19 ఏళ్ల కేరళ యువతి సంచలనం.. మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటం



- 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి కిరీటం సొంతం
- నవంబర్‌లో ప్యూర్టోరికోలో భారత్‌కు ప్రాతినిధ్యం
- మూడేళ్లుగా ఈ కిరీటం కోసం కష్టపడ్డానన్న కజియా
- భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం తేవడమే లక్ష్యమని వెల్లడి
- వైష్ణవి గణేష్ తొలి రన్నరప్‌గా ఎంపిక

2లో

## ఏపీలో సుజ్లాన్ భారీ విస్తరణ..

# 'తెలంగాణ ప్రజలను అవమానించడమే

హైదరాబాద్: అమెరికా పర్యటనకు గుజరాత్ సీఎంకు అనుమతిచ్చి.. తెలంగాణ ముఖ్యమంత్రికి నిరాకరించడమంటే..ఇది రేవంత్‌రెడ్డికి కాదు.. నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానం. రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర అన్యాయం'' అని ముఖ్యమంత్రి మండిపడ్డారు. సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''ప్రధాని మోదీ గుజరాతీగానే తప్ప.. భారత ప్రధానిగా వ్యవహరించడం లేదు. తెలంగాణ అంటే ఆయనకు చిన్న చూపు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు గుజరాతీ నాయకత్వం చేస్తున్న కుట్ర ఇది. మేమంతా కేంద్రం వైఖరిని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం. దీన్ని రాజకీయాలకు అతీతంగా తెలంగాణ సమాజమంతా ఖండించాలి. నా పర్యటనను అడ్డుకోవచ్చు కానీ.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేంద్రం వైఖరిపై ధ్వజమెత్తారు.

* **ఆ రాజకీయ కారణమేమిటో ప్రధాని చెప్పాలి?**

''రాష్ట్రంలో విద్య, క్రీడలు, పెట్టుబడుల సాధనే లక్ష్యంగా విదేశీ పర్యటనకు కార్యాచరణ రూపొందించుకున్నాం. అమెరికా పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించాం. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా స్పష్టమైన ప్రణాళికలతో అడుగులేస్తున్నామని ఆ దరఖాస్తులో తెలియజేశాం. వారు 'రాజకీయపరమైన నిర్ణయాలతో పర్యటనను తిరస్కరిస్తున్నామ'ని చెప్పారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇంగ్లాండ్‌కు అనుమతిచ్చి.. అమెరికా పర్యటనకు నిరాకరించింది. ప్రధానికి తెలియకుండానే ఈ నిర్ణయం తీసుకున్నారా? ఆ రాజకీయ కారణాలేమిటో ప్రధాని చెప్పాలి? ఆగస్టు 1728 వరకు అమెరికా, కెనడా పర్యటనకు గుజరాత్ ముఖ్యమంత్రికి అనుమతించారు. 'వైబ్రెంట్ గుజరాత్' అని పెట్టుబడుల కోసం ఆ రాష్ట్ర సీఎంకు ఎందుకు పచ్చజెండా ఊపారు? నా విదేశీ పర్యటనలో విషయం లేదనుకుంటే.. ఇంగ్లాండ్‌కు ఎందుకు అనుమతిచ్చారు? నేను తెలంగాణ సీఎంను.. కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావడమే కారణమా? ఈ విషయంలో కేంద్రం వైఖరిని అందరూ తప్పు పట్టారు. నా పర్యటనను తిరస్కరించడమే కాకుండా.. భాజపా నాయకులు రాజకీయంగా నాపై వ్యక్తిగత ఆరోపణలు చేశారు. అధికారిక పర్యటనపై తప్పుడు ప్రకటనలు చేశారు. భాజపా నేతల వైఖరిపై రాజకీయ అంశాలను నేను ప్రస్తావించదలచుకోలేదు.

## ఫీజు బకాయిలపై
# రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్: దేశమంతా తిరుగుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులను రెచ్చగొడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలంగాణకు వచ్చి ఇక్కడ ప్రభుత్వం బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సమాధానం చెప్పాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించే వరకు భాజపా పోరాటం ఆగదన్నారు. సోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో 'ఫీజుల బకాయి బీజేపీ లడాయి' పేరుతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు 48 గంటల నిరాహార దీక్ష ప్రారంభించారు. భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితోపాటు ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రేఖా శర్మ, ఆర్.కృష్ణయ్య, శాసనమండలిలో భాజపా పక్ష నేత ఏవీఎన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు విద్యార్థులు, న్యాయవాదులు దీక్షకు సంఘీభావం తెలిపారు. తొలుత దోమల్‌గూడలోని ధర్నాచౌక్‌లో ఈ దీక్ష చేపట్టాలని భావించినా పోలీసులు అనుమతించకపోవడంతో భాజపా రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ ''గత భారాస ప్రభుత్వం రూ.వేల కోట్ల ఫీజు బకాయిలు పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని బకాయిలు పెంచడంతో ఇప్పుడు సర్కారు సుమారు 20 లక్షల మందికి రూ.15 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉంది. హైకోర్టు మందలించడంతో వచ్చే సంవత్సరానికి అడ్వాన్స్‌గా రూ.2 వేల కోట్లు విడుదల చేస్తామని సర్కారు చెప్పింది.

## అనుకున్న దానికంటే ముందే
# జమిలి ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటరీ జాయింట్ కమిటీ (జేపీసీ) ఛైర్మన్ పి.పి. చౌదరి ఈ మేరకు కీలక సంకేతాలిచ్చారు. వివిధ వర్గాల నుంచి ఈ ప్రతిపాదనకు అనూహ్యమైన మద్దతు లభిస్తోందని పి.పి. చౌదరి తెలిపారు. కమిటీ సంప్రదించిన ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, నిపుణులు, ఇతర భాగస్వామ్య వర్గాల్లో దాదాపు 99 శాతం మంది జమిలి ఎన్నికల ఆలోచనకు సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు. ఈ బలమైన మద్దతే 2029 నాటికి దీనిని అమలు చేయాలనే ఆలోచనకు బలం చేకూరుస్తోందని కమిటీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల జరిగిన జేపీసీ సమావేశానికి కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు సాగరికా ఘోష్ వంటి ప్రతిపక్ష సభ్యులు హాజరయ్యారు. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలు, దానివల్ల ఎదురయ్యే సవాళ్లపై వారు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను కమిటీ ముందుంచారు. అయితే, జమిలి ఎన్నికల అమలు అంత సులభం కాదు. దీనికోసం రాజ్యాంగంలోని పలు అధికరణలను సవరించాల్సి ఉంటుంది. పార్లమెంట్ ఉభయ సభలతో పాటు, కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం కూడా అవసరం. ప్రస్తుతం వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని కొన్నింటికి తగ్గించడం, మరికొన్నింటికి పెంచడం వంటి క్లిష్టమైన ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుంది. ఈ విధానం సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుందని, ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతను తగ్గిస్తుందని పలు ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయినప్పటికీ, ప్రభుత్వం ఈ దిశగా వేగంగా అడుగులు వేస్తుండటంతో రాజకీయ వర్గాల్లో చర్చ తీవ్రతరమైంది.

# పుతిన్‌తో జైశంకర్ భేటీ.. ప్రధాని మోదీ 'పర్సనల్ మెసేజ్' అందజేత

(మొదటిపేజీ తరువాయి)

(IRIGCTEC) సమావేశం వివరాలను జైశంకర్, ఈ సందర్భంగా పుతిన్‌కు వివరించారు. రష్యా ఉప ప్రధాని డెనిస్ మాంటురోవ్‌తో కలిసి జైశంకర్ ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ, భారత్‌రష్యా మధ్య చిరకాలంగా అత్యంత దృఢమైన సంబంధాలు కొనసాగుతున్నాయని ప్రశంసించారు. గతేడాది స్వల్పంగా తగ్గిన ద్వైపాక్షిక వాణిజ్యం, ఈ ఏడాది తిరిగి వృద్ధి పథంలోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే ఇది సాధ్యమైందని పుతిన్ పేర్కొన్నారు. తన తరపున ప్రధాని మోదీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయాలని జైశంకర్‌ను కోరారు. త్వరలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు పుతిన్ వెల్లడించారు. ఈ భేటీలో ఇంధన రంగం, భారత రైతులకు ఎరువుల సరఫరా, అణుశక్తితో పాటు హైటెక్ రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ప్రధానంగా చర్చించారు.

## ఫ్లోరిడా తీరంలో అద్భుతం...
# సముద్ర గర్భంలో 'క్యాసినో' నౌక!

(మొదటిపేజీ తరువాయి)

'షిప్‌రెక్ పార్క్'లో అంతర్భాగం కాగా, ఇక్కడ మొత్తం 15 నౌకలు ఉన్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు సముద్ర జీవులకు కొత్త ఆవాసాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ఈ కృత్రిమ పగడపు దిబ్బ ఏర్పాటు ద్వారా సహజసిద్ధమైన పగడపు దిబ్బలపై పర్యాటకుల ఒత్తిడి తగ్గుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ 'లేడీ లక్' నౌక ఏడాదికి సుమారు 35,000 మంది డైవర్లను ఆకర్షిస్తుందని అంచనా వేస్తున్నారు. గుర్తింపు పొందిన డైవర్లు ఉచితంగానే ఈ నీటి అడుగున ఉన్న క్యాసినోను సందర్శించవచ్చు. నౌకను నియంత్రిత పద్ధతిలో ముంచేందుకు ముందుగానే రంధ్రాలు చేసి, తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# మండుతున్న ఉల్లిధరలు.. 'కందా ఎక్స్‌ప్రెస్'లు నడపాలని కేంద్రం నిర్ణయం

దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు అమాంతం పెరిగిపోయి సామాన్యుడికి చుక్కలు చూపిస్తుండటంతో, వాటిని అదుపులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా, బఫర్ నిల్వలను అధిక ధరలున్న ప్రధాన నగరాలకు వేగంగా తరలించేందుకు 'కందా ఎక్స్‌ప్రెస్' పేరుతో ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ రైళ్లు సోమవారం (ఆగస్టు 24) నుంచి తమ సేవలను ప్రారంభించనున్నాయి. శనివారం నాటికి దేశంలో ఉల్లి సగటు రిటైల్ ధర కిలోకు రూ. 42కి చేరింది. గతేడాదితో పోలిస్తే ఇది దాదాపు 45 శాతం, గత నెలతో పోలిస్తే 19 శాతం అధికం. ముఖ్యంగా ఢిల్లీలో కిలో ఉల్లి ధర రూ. 65కి చేరగా (గతేడాది ఇదే సమయానికి రూ. 35), చెన్నైలో రూ. 58కి (గతేడాది రూ. 33) విక్రయిస్తున్నారు. కేరళ, అసోం రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో కూడా ధరలు గణనీయంగా పెరిగాయి. దేశంలోనే అతిపెద్ద ఉల్లి ఉత్పత్తిదారు అయిన మహారాష్ట్రలో ఈసారి ఖరీఫ్ పంట దిగుబడి 5 నుంచి 7 శాతం వరకు తగ్గడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పంట సాగు విస్తీర్ణం తగ్గడం, రుతుపవనాలు ఆలస్యం కావడం వంటివి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపాయి. పాత నిల్వలు అడుగంటి, కొత్త పంట మార్కెట్లోకి రావడానికి మధ్య ఏర్పడిన ఈ అంతరం కూడా ధరల పెరుగుదలకు దోహదపడింది. ఈ నేపథ్యంలో, మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతం నుంచి ఢిల్లీ, చెన్నై, కొచ్చి, గువహటి వంటి నగరాలకు ప్రత్యేక రైళ్ల ద్వారా ఉల్లిని తరలించనున్నారు. వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే ఈ ప్రణాళికను ధృవీకరించారు. అధిక ధరలున్న మార్కెట్లలో సరఫరా పెంచి, ధరలు మరింత పెరగకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నాఫెడ్ (NAFED), ఎన్సీసీఎఫ్ (NCCF) సంస్థలు సుమారు 1.2 లక్షల టన్నుల ఉల్లిని సేకరించాయని, ప్రభుత్వంతో పాటు రైతుల వద్ద కూడా తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. 'ధరల స్థిరీకరణ నిధి' (Price Stabilisation Fund) కింద ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టడం కొత్తేమీ కాదు. గతంలో 2024 అక్టోబర్‌లోనూ ఉల్లి ధరల నియంత్రణకు ఇలాంటి ప్రత్యేక రైళ్లనే వినియోగించారు. కాగా, ఉల్లితో పాటు చక్కెర ధరలు కూడా పెరిగినప్పటికీ (లూజ్ చక్కెర కిలో రూ. 62.5), దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నాయని ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# 19 ఏళ్ల కేరళ యువతి సంచలనం.. మిస్ యూనివర్స్ ఇండియా 2026 కిరీటం

కేరళకు చెందిన 19 ఏళ్ల కజియా లిజ్ మెజో 'మిస్ యూనివర్స్ ఇండియా 2026' కిరీటం దక్కించుకుంది. జైపూర్‌లోని జీ స్టూడియోస్‌లో ఆదివారం జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె విజేతగా నిలిచింది. దేశవ్యాప్తంగా పోటీపడిన 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి టైటిల్ సొంతం చేసుకుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2025 విజేత మానికా విశ్వకర్మ ఆమెకు కిరీటం అలంకరించారు. దీంతో నవంబర్‌లో ప్యూర్టోరికోలో జరిగే 75వ మిస్ యూనివర్స్ పోటీలో భారత్ తరపున కజియా ప్రాతినిధ్యం వహించనుంది. కిరీటం దక్కిన అనంతరం కజియా ఆనందం వ్యక్తం చేసింది. ఈ కిరీటం కోసం మూడేళ్లకు పైగా కష్టపడ్డానని తెలిపింది. తన సొంత రాష్ట్రం కేరళకు ఈ విజయాన్ని తీసుకెళ్లడం ఎంతో గర్వంగా ఉందని చెప్పింది. 19 ఏళ్ల వయసులో ఇంత పెద్ద వేదికపై నిలవడానికి ఎంతో ధైర్యం అవసరమైందని కజియా పేర్కొంది. తనపై తనకు నమ్మకం పెంచుకోవడం అతిపెద్ద సవాలుగా భావించానని తెలిపింది. భారత్‌కు మిస్ యూనివర్స్ కిరీటం తీసుకురావడమే తన తొలి లక్ష్యమని కజియా చెప్పింది. తాను చేసే ప్రతి పనిలో భారత్, కేరళకు ప్రాతినిధ్యం వహించాలనుకుంటున్నట్లు తెలిపింది. విజేతను ఎంపిక చేసిన జడ్జింగ్ ప్యానెల్‌లో మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్, ఉర్వశి రౌతేలా, రియా సింఘా, పర్యావరణవేత్త ప్రగ్యా కపూర్ ఉన్నారు. సెలీనా జైట్లీ కూడా జడ్జిగా వ్యవహరించారు. వైష్ణవి గణేశ్ తొలి రన్నరప్‌గా నిలిచింది. ఆమెకు మిస్ ఇంటర్నేషనల్ ఇండియా 2026 టైటిల్ దక్కింది. అనుశ్రీ సాతవ్లేకర్ రెండో రన్నరప్‌గా నిలిచింది. తేజస్విని శ్రీవాస్తవ మూడో రన్నరప్, అనుభా వశిష్ఠ్ చౌదరి నాలుగో రన్నరప్‌గా నిలిచారు.

# ఏపీలో సుజ్లాన్ భారీ విస్తరణ.. రూ.10 వేల కోట్ల పెట్టుబడులు

పవన విద్యుత్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సుజ్లాన్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను భారీగా విస్తరిస్తోంది. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో రూ.10,000 కోట్ల పెట్టుబడితో కొత్త విండ్ ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన S144 కొత్త బ్లేడ్ ఉత్పత్తి లైన్‌ను రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రారంభించనున్నారు. రాయదుర్గం నియోజకవర్గం, కణేకల్లు మండలం హులికెర గ్రామంలో ఈ కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేశారు. సుజ్లాన్ చేపట్టనున్న 1325 మెగావాట్ల సామర్థ్యం గల ఈ విండ్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉపాధి లభించనుంది. రేపు (ఆగస్టు 25) మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ఈ బ్లేడ్ ఉత్పత్తి లైన్ అధికారికంగా ప్రారంభం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో సుజ్లాన్ సంస్థకు ఇప్పటికే బలమైన పునాదులు ఉన్నాయి. 2004లో రాష్ట్రంలో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ, ప్రస్తుతం 1700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో ఏపీలో అతిపెద్ద విండ్ భాగస్వామిగా కొనసాగుతోంది. అనంతపురం జిల్లాలోనే ఇప్పటివరకు రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టి, 2,200 మందికి ఉద్యోగాలు కల్పించింది. ఉరవకొండ నియోజకవర్గంలోని ఇప్పూరులో రోటర్ బ్లేడ్ తయారీ యూనిట్‌ను కూడా నిర్వహిస్తోంది. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా, 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించాలని సుజ్లాన్ లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుండా, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తోంది. ఉరవకొండ, విజయవాడలలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల ద్వారా 12,000 మంది యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తోంది. వీరిలో 25 శాతం మహిళలు ఉండటం గమనార్హం. దేశీయ పవన విద్యుత్ మార్కెట్‌లో సుజ్లాన్ దాదాపు 33 శాతం వాటాను కలిగి ఉంది. దేశంలో స్థాపితమైన ప్రతి మూడు విండ్ టర్బైన్లలో ఒకటి సుజ్లాన్ తయారీ కావడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా 20 గిగావాట్ల పవన విద్యుత్ స్థాపన మైలురాయిని దాటిన తొలి భారతీయ కంపెనీగా కూడా సుజ్లాన్ రికార్డు సృష్టించింది. ఈ తాజా ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్ తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోనుంది.

# విజయ్ సర్కార్ భారీ ప్రకటనలు.. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

- **ఏడాదికి 3 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించనున్న తమిళనాడు ప్రభుత్వం**
- **2027 సంక్రాంతి నుంచి 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' అమలు**
- **రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు పథకం వర్తింపు**
- **మహిళలకు ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం**
- **ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన విజయ్**



తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సోమవారం పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు అందించే పథకంతో పాటు ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 'అన్నపూర్ణి సూపర్ సిక్స్' పేరుతో గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లోకి రానుంది. 2027 సంక్రాంతి నుంచి దీనిని ప్రారంభించనున్నారు. ఏటా రూ.2.5 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది. సుమారు 1.30 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. అర్హులైన కుటుంబాలు కొనుగోలు చేసే మూడు గ్యాస్ సిలిండర్ల ఖర్చును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకానికి ఏటా సుమారు రూ.4,000 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులతో గ్యాస్ కొరత, ధరల పెరుగుదల కుటుంబాలపై అదనపు భారాన్ని మోపాయని విజయ్ తెలిపారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం పరిధిని ప్రభుత్వం విస్తరించింది. ఇకపై సాధారణ బస్సులతో పాటు ఎక్స్‌ప్రెస్, ఎల్ఎస్ఎస్, డీలక్స్ బస్సుల్లోనూ మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. జిల్లాల మధ్య నడిచే బస్సుల్లోనూ ఈ సదుపాయం కల్పించనున్నారు. 'వెట్రి పయనం' పేరుతో అక్టోబర్ 2 నుంచి ఈ విస్తరణ అమల్లోకి వస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు విజయ్ ప్రకటించారు. చెన్నై సమీపంలోని పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టుపై విజయ్ మరోసారి తన వ్యతిరేకతను స్పష్టం చేశారు. ప్రాజెక్టుతో ప్రభావితమయ్యే కుటుంబాల పక్షాన నిలుస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుత మీనంబాక్కం, చెన్నై విమానాశ్రయంలోని కొత్త టెర్మినల్ 5 నిర్మించనున్నట్లు కూడా ప్రకటించారు.



# 3 లక్షల మంది రష్యా కొత్త సైనికులు.. యుద్ధంలో రష్యా భారీ సన్నాహాలు: జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌రష్యా మధ్య పోరు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్న వేళ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమపై విరుచుకుపడేందుకు రష్యా పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోందని, అందులో భాగంగా కొత్తగా దాదాపు 3 లక్షల మంది సైనికులను సమీకరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోందని ఆయన ఆరోపించారు. డొనెట్స్క్ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా మాస్కో అడుగులు వేస్తోందని జెలెన్‌స్కీ తెలిపారు. సెప్టెంబరులో రష్యా పార్లమెంటరీ ఎన్నికలు ముగిసిన అనంతరం ఈ కొత్త బలగాల సమీకరణ ప్రక్రియ ఊపందుకుంటుందని అన్నారు. ఈ ఏడాది ఆరంభం నుంచి రష్యా పెద్ద సంఖ్యలో సైనికులను కోల్పోయినప్పటికీ, తన ఆయుధ సంపత్తిని భారీగా పెంచుకుంటోందని చెప్పారు. రష్యా ప్రస్తుతం ఏటా సుమారు 1,300 బాలిస్టిక్ క్షిపణులను తయారు చేసే స్థాయికి చేరుకుందని ఆరోపించారు. యుద్ధానికి ముగింపు పలికే దిశగా వచ్చే వేసవి కాలం నాటికి శాంతి చర్చలు జరిగే అవకాశం ఉండవచ్చని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది

*** కలెక్టర్ బి చంద్రశేఖర్**



ప్రజాస్పూర్తి, నల్గొండ : బ్యాంకులకు సంబంధించిన వివిధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం అయన ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఆయా బ్యాంకుల ద్వారా అందించే సేవలు, బ్యాంకులలో డిపాజిట్, నగదు విత్డ్రా, రుణాల మంజూరు, ప్రభుత్వం ద్వారా అందించే పథకాలకు సంబంధించిన రుణాలు ,ఇతర వివరాలను ఆర్థిక అక్షరాస్యత ద్వారా పొందవచ్చుని, ఆర్థిక అక్షరాస్యత వివరాలను తెలియజేసేందుకు జిల్లాలో 9 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఈ కేంద్రాలలో పనిచేసే వారు గ్రామాలకు వెళ్లి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా ప్రజలకు ఉచిత ఆర్థిక అవగాహన సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేఎం కరణ్ రెడ్డి ,శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్ .శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, తదితరులు ఉన్నారు.

# రూ. 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు



ప్రజాస్పూర్తి , భైంసా : నిర్మల్ జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు, దాడులు నిర్వహించారు. ఒక వ్యాపారికి పన్ను తగ్గించేందుకు గాను రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.సదరు వ్యాపారికి పన్ను తగ్గించేందుకు గాను గోదావరి, సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయి కృష్ణ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. వ్యాపారి ఫిర్యాదు.లంచం ఇవ్వడానికి ఇష్టపడని వ్యాపారి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. పక్కా ప్రణాళికతో దాడులు జరిపిన ఏసీబీ అధికారులు, బాధితుడి నుంచి రూ. 50,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో గోదావరి, సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయి కృష్ణలను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని, వారిపై కేసు నమోదు చేశారు.

# కూసాన దీపిక జన్మదిన వేడుకలలో పాల్గొన్న కూసాన వీరభద్రం



ప్రజాస్పూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండలం లో గల బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ ,టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం దంపతుల కుమార్తె దీపిక తన జన్మదిన వేడుకలు హైదరాబాదులో నిర్వహించగా వారు అక్కడికెళ్లి దీపిక జన్మదిన వేడుకలలో పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అక్షింతలు వేసి ఆశీర్వదించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో దీపిక కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత

*** రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్**



మహబూబాబాద్, ప్రజాస్పూర్తి : కలెక్టరేట్ లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల ఇంచార్జ్) పురుషోత్తం, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి విచ్చేసిన బాధితులు, రైతులు,గ్రామస్తులు వినతులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.భూ సమస్యలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు,సర్వే, ధరణి సవరణలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చాయి.గ్రామ పంచాయతీ, పురపాలక, పింఛన్లు, ఉపాధి హామీ,ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులు నమోదు అయ్యాయి.కురవి మండలం, నారాయణపురం గ్రామ శివారు దారావత్ తండ కు చెందిన ధరావత్ రవి రికార్డు పరంగా తన భూమి పట్టా చేసి ఇవ్వగలరని కోరారు. గూడూరు మండలం, గోవిందాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు కు సంబందించిన డబ్బులు త్వరగా ఇప్పించాలని కోరారు.ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా భావించి, సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ( 178 ) దరఖాస్తులు వచ్చిన వినతులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కొరకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫామ్ ల తయారీని పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఏపిఎం



గరిడేపల్లి, ప్రజాస్పూర్తి : మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండో విడతగా యూనిఫామ్ లను అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు ఏపీఎం అజయ్ తెలిపారు. విద్యార్థులకు అందించే యూనిఫామ్ ల తయారీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న 49 ప్రభుత్వ పాఠశాలల్లో 2,675 మంది బాల బాలికలకు ఇప్పటికే ఒక్కొక్క జత యూనిఫామ్ ను అందించినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీ లోపు రెండవ జత యూనిఫామ్ లను కూడా విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. యూనిఫామ్ తో పాఠశాలల్లో సమానత్వం, విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం యూనిఫామ్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు యూనిఫామ్ విషయంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. యూనిఫాంలో నాణ్యత, సరఫరా విధానం పట్ల విద్యార్థులు తల్లిదండ్రు లు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలను సమయానికి కల్పించడం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యాసం పై సానుకూల ప్రభావం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిర్ణీత గడువులో రెండవ జత యూనిఫామ్ లను విద్యార్థులకు అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## కవ్వాల్ అభయారణ్యం

# ఎన్నో రకాల పక్షులు, జంతువులు, చెట్లకు నిలయం



ప్రజాస్పూర్తి ,జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం డివిజన్ లో ఉన్న కవ్వాల్ అభయారణ్యం ఎన్నో రకాల పక్షులకు జంతువులకు చెట్లకు నిలయమని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ అనేది హైదరాబాద్ అటవీ చట్టం ప్రకారం 1941 సంవత్సరంలో ఏర్పడిందని, తదుపరి 1965 లో గేమ్ రిజర్వ్ ఫారెస్ట్ గా, కవ్వాల్ అభయారణ్యంగా 1999 వ సంవత్సరంలో ప్రకటించబడిందని ఆయన తెలిపారు. ఆ తర్వాత కవ్వాల్ ఫారెస్ట్ బ్లాకులను నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ( ఎన్ టి సి ఏ) వన్యప్రాణి రక్షణ చట్టం 1972 నియమానుసారం కేంద్ర ప్రభుత్వం మరియు అడవులు,పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆమోదంతో దేశంలో 42వ టైగర్ రిజర్వ్గా 2012 సంవత్సరంలో ప్రకటించారని తెలిపారు. మన దేశంలో 58 టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్నట్లు అందులో కవ్వాల్ టైగర్ రిజర్వ్ 42వదిగా తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మొత్తం సుమారు 2015 చదరపు కిలోమీటర్ల మేరా విస్తరించి ఉందని, అందులో కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా 892 చదరపు కిలోమీటర్లు అని, బఫర్ జోన్ ప్రాంతం 1123 చదరపు కిలోమీటర్లు గా ఉందని ఆయన తెలిపారు. ఈ కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పెద్దపులులకు, టేకు చెట్లకు ప్రసిద్ధి చెందిన వాని తెలిపారు ఇక్కడ నివసించే ఆదివాసులు పెద్దపులిని దైవంగా కొలిచేవారని అన్నారు. జన్నారం ఫారెస్ట్ డివిజన్ కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో భాగంగా ఉందని, ఇక్కడ సుమారుగా 300 రకాల పక్షి జాతులు, 75 రకాల క్షీరదాలకు సంబంధించిన జాతులు, 34 రకాల సరిస్రుపాల జాతులు, పది రకాల ఉభయచర జాతులు, 700 రకాల టేకు కలప మొదలగు మొక్కల జాతులు, ఎన్నో రకాల సీతాకోకచిలుకలు లాంటి ప్రాణులకు ఈ కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నిలయాలుగా ఉన్నాయని తెలిపారు.

# మల్కాజిగిరి–మౌలాలి సర్కిల్ సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మల్కాజిగిరి, ప్రజాస్పూర్తి : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ సంఘం మల్కాజిగిరి-మౌలాలి సర్కిల్ నూతన కార్యవర్గ ఎన్నికలు నేరేడుమెట్ లోని అంబేద్కర్ భవన్ లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఎన్నికల అధికారి సమక్షంలో, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తయి, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింగరావు మాట్లాడుతూ వయోవృద్ధులకు అందవలసిన పథకాలు, సంక్షేమ నిధులు నేరుగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి , వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.అధ్యక్షుడుగా భానుమూర్తి, ఉపాధ్యక్షులుగా కే. విజయ్ కుమార్, బి. అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎల్. కిష్టయ్య, జాయింట్ సెక్రెటరీగా జి. శ్రీనివాస్, ఆర్గనైజర్ గా కే. బాలస్వామి, కోశాధికారిగా జి.వి.ఎస్. సత్యనారాయణ, ఈసీ సభ్యులుగా ఆర్. వి. సూరిబాబు, ఏ. మహేశ్వరరావు, పి. రాములు గౌడ్, బి. ఈశ్వర్ గౌడ్, వి.టి. కృష్ణలు ఎన్నికయ్యారు.

# జాతీయ, అంతర్జాతీయ నైపుణ్య పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్పూర్తి : యువతలో నైపుణ్యాలను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకునేందుకు నిర్వహిస్తున్న ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ 202627కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. జిల్లా స్థాయిలో వివిధ దశల్లో పోటీలు నిర్వహించనున్నారు. 63 నైపుణ్య విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పోటీలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఈ పోటీలను నిర్వహిస్తోంది.ఈ పోటీలకు చదువు, విద్యార్హతలతో సంబంధం లేకుండా నైపుణ్యం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు. నైపుణ్య పోటీల్లో సీరియల్ నంబర్ 1 నుంచి 50 వరకు విభాగాల్లో 20 సంవత్సరాల వయస్సులోపు అభ్యర్థులు, సీరియల్ నంబర్ 51 నుంచి 63 వరకు విభాగాల్లో 23 సంవత్సరాల వయస్సులోపు అభ్యర్థులు మాత్రమే అర్హులు.అర్హులైన అభ్యర్థులు https://www.skillindiadigital.gov.in వెబ్సైట్ ద్వారా వివరాలు నమోదు చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్సైట్లో వివరాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్కు చివరి తేదీ సెప్టెంబరు 15, 2026. వివిధ దశల్లో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరాల్లో శిక్షణ అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారని, విజేతలకు జాతీయ,అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

# వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి




*** రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



ప్రజాస్పూర్తి, భైంసా : వన మహోత్సవం కింద నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు నాటిన మొక్కలు, ఇంకా నాటాల్సిన మొక్కలు, నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రస్తుతం అనుకూలమైన వర్షాలు కురుస్తున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంగళవారం అన్ని జిల్లాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించి, వన మహోత్సవం లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, ఇతర అనువైన ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం చేపట్టనున్న వన మహోత్సవం మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు నిర్దేశించిన వన మహోత్సవం లక్ష్యంలో మిగిలిన మొక్కల నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు.అటవీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్డీఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన శ్యాం నాయక్



ప్రజాస్పూర్తి ,జన్నారం: జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్ ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ సోమవారం లింగన్న గౌడ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లింగన్న గౌడ్ పరామర్శించిన వారిలో సదర్ మట్ సాధన సమితి అధ్యక్షులు హపావత్ రాజేందర్, జన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు రాజేష్ యాదవ్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు చిలువేరు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, కోశాధికారి శీల చంద్రశేఖర్ తదితరులున్నారు.

# ఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీజేపీ ధర్నా



మహబూబాబాద్, ప్రజాస్పూర్తి : ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ,బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం మానుకోట జిల్లా కేంద్రం లోని వివేకానంద సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫీజుల బకాయిలు విడుదల కాక విద్యార్థులు,కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యామ్ సుందర్ శర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు ఓర్సు పద్మ, ఇందు భారతి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దిడ్డి మహేష్ వర్మ,బిజెపి ఎస్టి మోర్చా అధ్యక్షులు సురేష్ నాయక్, గాడిపెల్లి శ్యామ్,జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సుబ్లేడు ఆసుపత్రిలో వెంటనే వైద్యులను నియమించాలి

*** సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డిమాండ్**



ప్రజాస్పూర్తి, పాలేరు: సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే అవసరమైన వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో విషజ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. సుబ్లేడు ఆసుపత్రిలో సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సుబ్లేడు ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, పరీక్షా పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.విషజ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు మరియు మందులు అందించాలని ఆయన కోరారు.ప్రజల ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గొర్రెపాటి రమేష్ హెచ్చరించారు.

# ప్రజావాణిలో వినతి.. అరగంటలోనే పరిష్కారం

జనగామ, ప్రజాస్పూర్తి : ప్రజావాణి కార్యక్రమం మరోసారి నిరుపేద కుటుం బానికి భరోసాగా నిలిచింది. బాణాపు రం కాలనీకి చెందిన మహమ్మద్ రఫత్ తన ఏడాది వయసు గల కుమార్తె మ హమ్మద్ అల్ఫియనూర్ పేరు ఆరోగ్యశ్రీ కార్డులో నమోదు కాకపోవడంతో చికిత్సకు ఎదురవుతున్న ఇబ్బందులను సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమా ర్ ఝా దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారి కంటి సమస్యతో బాధపడుతుండగా హైదరాబాద్లో శస్త్రచికిత్స అవసరమ ని వైద్యులు సూచించారు. అయితే ఆ రోగ్యశ్రీ కార్డులో పేరు నమోదు కాకపోవ డంతో నిరుపేద కుటుంబం తీవ్ర ఆందో ళనకు గురైంది. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదే శించి, అరగంట వ్యవధిలోనే చిన్నారి పే రు ఆరోగ్యశ్రీ కార్డులో నమోదు అయ్యే లా చర్యలు తీసుకున్నారు.

# ఘనంగా జగద్గిరిగుట్టలో కావడి యాత్ర



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : శ్రావణమాసం, మహాశివరాత్రి సందర్భంగా యూపీ బీహార్ లు ప్రత్యేకంగా నిర్వహించే కావడి యాత్ర సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగు బస్తి నుండి హెచ్ఎంటి శివాలయం వరకు ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై కావడి ని మోసి బిహారీ భక్తులకు శ్రావణమాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర శ్రావణమాసంలో బిహారీలు పవిత్ర గంగాజలంతో శివునికి అభిషేకం చేయడం ద్వారా వారి మొక్కులను తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ అన్ని ప్రాంతాల ప్రజలకు, అన్ని మతాల ప్రజలకు నిలయంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ధర్మేందర్, మంజుల, జగదీష్ పాల్, రమేష్, రాజ్ కుమార్, సంతోష్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 1977-78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : సూరారం లో ఉన్న నార్త్ సిటీ హైస్కూల్ లో 197778 బ్యాచ్కు చెందిన దుండిగల్ జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరి అప్పటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని నవ్వుకున్నారు. మునుముందు సీనియర్ సిటిజియన్ అయిన మనం ఆరు నెలలకు ఒకసారి కలుసుకోవాలని తీర్మానించుకున్నారు. ముందుగా స్వర్గస్తులైన ఐదు గురు స్నేహితులు కిషన్ రావు, చక్రధర్, మైమూత్, కృష్ణ, బలరాంలకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 48 , 49ఏళ్ల తర్వాత, కలుసుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. మా క్లాసులో 22 మంది విద్యార్థులు ఉండేది అందులో ఐదు గురు స్నేహితులు స్వర్గస్తులైయ్యారన్నారు. ఈ సమావేశానికి 11 మంది విద్యార్థులను హాజరయ్యారని, అందులో అప్పుడు ఇద్దరే టెన్త్ క్లాస్ పాస్ అవ్వడం జరిగింది వారిలో ఒకరు జే.శ్రీనివాస్, ప్రభుత్వ ఉద్యోగం ఎన్ఎఫ్సీ లో,ఒకరు డాక్టర్ మోహన్, (ఎంబీబీఎస్ ) ప్రభుత్వ డాక్టర్ గా ఒకతను కొండల్ రెడ్డి,ఆర్ అండ్ బి లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యారు. మేము 10వ తరగతి ఫెయిల్ అయిన వ్యాపారం చేస్తూ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ,మా యొక్క పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో సెటిల్ అవ్వడం మా అందరికీ ఆనందదాయకంగా ఉందన్నారు.,ఈరోజు రాని వారిని కూడా ఆరోజు వచ్చే విధంగా అందరం కృషి చేయాలని ఇటువంటి సందర్భం వేలరూపాయలు పెట్టిన దొరకదని తీర్మానించుకున్నారు. వచ్చే సమావేశం మేము చదువుకున్న పాఠశాల దుండిగల్ లో జరుపుకోవాలని తీర్మానించుకున్నారు. ఎన్ని ఏళ్ల తర్వాత మొదటిసారిగా సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నామని, డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మనుమలు మనుమరాళ్లను మంచి చదువులు చదివించాలని కోరడం జరిగింది. కొండల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని అన్నారు, సత్తిరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో పాల్గొనాలని వ్యాపారం చేయాలని అన్నారు, శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రవీందర్ కి, శేఖర్, కొండల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ నేను మెడికల్ షాప్ నడిపిస్తున్నాను, ఉద్యోగాల కన్నా వ్యాపారం మిన్న అన్నారు, రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మనమంతా చదువులో వెనుకబడి ఉన్న సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాం వ్యాపారపరంగా ఉద్యోగపరంగా వ్యవసాయపరంగా నిలదీప్పుకొని మన పిల్లలను ఉన్నతా చదువులు చదివించడం చాలా చాలా ఆనందదాయకం కొందరి పిల్లలు విదేశాల్లో ఉన్నారంటే , తల్లిదండ్రులు చదువు చెప్పిన గురువుల యొక్క ఆశీర్వాదం అని మనం గ్రహించాలి అని, నేను ఇప్పటికీ మా అమ్మ నాన్నవద్దనే ఉన్నానని తెలిపారు. అనంతరం రవీందర్ కుమారుడు, కోల శ్రీకాంత్ ( సివిల్ ఇంజనీర్,) తమ్ముడు వెంకటేష్ కుమారుడు కోలా అరవిద్ ( డాక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్,)ఇక్కడికి వచ్చిన అందరికీ శాలువతో సన్మానించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర ధారుఢ్యానికి దోహదం

**: పచ్చిమట్ల నరేందర్ గౌడ్**




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర ధారుఢ్యానికి ఎంతగానో దోహదపడుతుందని భగత్ సింగ్ నగర్ కాలనీ సంక్షేమం సంఘం అధ్యక్షుడు పచ్చిమట్ల నరేందర్ గౌడ్ అన్నారు. హెచ్ ఎంటి కాలనీలో గల పోచమ్మ గుడి ఆవరణ వద్ద హెచ్ఎంటి కబడ్డీ టోర్నమెంట్ టీం కోచ్ అధినేత వరుణ్ ఆధ్వర్యంలో కబడ్డీ ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన లయోలా కాలేజ్ విద్యార్థులకు ప్రథమ బహుమతి, గరుడ స్పోర్ట్స్ క్లబ్ వారికి ద్వితీయ బహుమతి, నర్సింగ్ టీం వారికి తృతీయ బహుమతి, శివాజీ హెచ్ఎంటి టీం వారికి నాలుగవ బహుమతిని భగత్సింగ్ నగర్లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద సంక్షేమం సంఘం అధ్యక్షుడు పచ్చిమట్ల నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్ ప్రతాప్ రెడ్డి లు పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివిధ కాలేజీల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గెలిచిన విద్యార్థులకు హార్దిక శుభాభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎస్పీ అభినందనలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజా స్ఫూర్తి : భూపాలపల్లి జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమానికి నూతన కార్యవర్గం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు. వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, పోలీసు శాఖలో ఐక్యత, పరస్పర సహకారం, సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు జిల్లా పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు.నూతన అధ్యక్షుడిగా గూగులోతు నరేష్ (ఎస్బీ కానిస్టేబుల్, భూపాలపల్లి), ఉపాధ్యక్షులుగా ఎన్. వెంకటేశ్వర్లు (ఇన్స్పెక్టర్, మహాదేవపూర్), ఎస్. సాంబమూర్తి (ఎస్ఐ, మహాదేవపూర్), కార్యదర్శిగా బి. అశోక్ (ఎస్ఐ, ఘనపూర్), జాయింట్ సెక్రటరీగా ఎ. రమేష్ (పీసీ, మహాముత్తారం), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ. సతీష్ (పీసీ, ఘనపూర్), కోశాధికారిగా ఓ. చిన్నన్న (కానిస్టేబుల్, పీసీఆర్, భూపాలపల్లి) ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా బి. సతీష్, డి. శ్రావణ్, పి. విజయ్, ఎం. అంబిక, ఎం. యాదిరెడ్డి, క్రాంతి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆకాంక్షించారు.

# అర్హులైన వారందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు

*** ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



ప్రజాస్ఫూర్తి, భైంసా : అర్హులైన వారందరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ తెలియజేశారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 73 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 10సంవత్సరాల పాటు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక ఇబ్బందులు పడ్డారని, ముధోల్ నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం రెండో విడతలో మరో 2500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గ్రామాల్లో రేకుల షెడ్లు,గుడిసెలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రస్తుతం వారికి ఇండ్లు మంజూరు అవుతాయని చెప్పారు. ఎల్ టూ లిస్టులో ఉన్నవారిని ఎల్ వన్ లోకి మార్చుకోవచ్చని పంచాయతీ కార్యదర్శికి తమ వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రతి పేద వాడు ఇల్లు నిర్మించుకునేలా తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజులవుతున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని గ్లోబల్ మైండ్ పాఠశాలను సీజ్ చేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజా స్ఫూర్తి : భూపాలపల్లి పట్టణంలో అనుమతులు లేకుండా 'గ్లోబల్ మైండ్' పేరుతో పాఠశాల నిర్వహిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ నాయకులు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అనుమతి పొందిన పాఠశాల పేరును కాకుండా ఇతర పాఠశాల పేరుతో నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాతుకు ప్రవీణ్కుమార్, బీఆర్ఎస్వీ జిల్లా ఇన్చార్జి కోలోజు దిలీప్కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖను తప్పుదోవ పట్టించేలా పాఠశాల నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సిబ్బందికి వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో రెండు రోజుల క్రితం ఉపాధ్యాయులు, ఆయాలు పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపారని తెలిపారు. తరచూ పాఠశాల మూతపడటంతో విద్యార్థులు తరగతులు కోల్పోతున్నారని పేర్కొన్నారు.

**ఫ్లెక్సీల తొలగింపు**

విద్యార్థి సంఘాల ఆందోళనకు స్పందించిన విద్యాశాఖ అధికారులు పాఠశాలలో 'గ్లోబల్ మైండ్' పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు. అనుమతులు ఉన్న పాఠశాల పేరునే ఉపయోగించాలని ఎంఈఓ దేవానాయక్ ఆదేశించారు. పాఠశాల వ్యాన్పై కూడా ఇతర పేర్లు ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేని పాఠశాలను వెంటనే సీజ్ చేసి, యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆందోళనకు దిగిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. కార్యక్రమంలో పంగ మహేందర్, ఆకినపల్లి శివ, భూక్య హరీష్, మహేశ్వర్, గుడికందుల లక్ష్మణ్, కొమ్ము హరీష్, తిరుపతి, నిశాంత్ తదితరులున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా : ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఆటో కార్మికుల విజయోత్సవ ర్యాలీ

*** రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే హైదరాబాద్లో రవాణా కమిషనర్తో చర్చలు జరిపినట్లు ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య తెలిపారు. జేఏసీ చర్చలు సఫలమైన సందర్భంగా ఏఐటీయూసీ, జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం పట్టణంలో కార్మికులు ఆటోలతో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్, ఎంజీ రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్కు చేరుకుంది. అనంతరం జరిగిన సభలో కంచర్ల జమలయ్య మాట్లాడుతూ సమ్మె నోటీసులోని 13 ప్రధాన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని , ఎన్నికల హామీ ప్రకారం ప్రతి కార్మికుడికి ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మపురి నరేష్, టిఆర్ఎస్ నాయకులు వీరన్న, బిఎంఎస్ నాయకులు బండారి యాదగిరి, బత్తుల సత్యనారాయణ, మర్రి కృష్ణ, ఆరెల్లి కృష్ణ, బడుగు భాస్కర్, బాబా, రాంబాబు, షాకీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉద్యమ యోధుడు సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి: ప్రముఖ రైతు నేత, సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ కార్యదర్శివర్గ సభ్యుడు, అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి (90) సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సంతాపం తెలిపింది.రైతులు, కష్టజీవుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మల్లారెడ్డి నర్సంపేట ప్రాంతంలో పేదలు, దళితుల భూముల పరిరక్షణకు అనేక ఉద్యమాలు నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శితో పాటు అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా, కంట్రోల్ కమిషన్ చైర్మన్గా కూడా పనిచేశారని జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆగస్టు 25న ఉదయం 8 గంటల నుంచి హైదరాబాద్ ఎంబీ భవన్లో ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచి, అనంతరం గాంధీ ఆసుపత్రి వరకు అంతిమయాత్ర నిర్వహించి, వైద్య పరిశోధనల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ గౌడ్ వార్డులో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యం.డి. షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర,జిల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# హాస్టల్ పనులు సెప్టెంబరు మొదటి వారంలోగా పూర్తి చేయాలి

*** ఎమ్మెల్యే జీఎస్సార్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజా స్ఫూర్తి: గణపురం మండలం చెల్పూర్ శివారులో మెడికల్ కాలేజీ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవన నిర్మాణ పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.సుమారు 242 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా నిర్మిస్తున్న హాస్టల్ పనులను వేగవంతం చేసి సెప్టెంబరు మొదటి వారంలోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అవసరమైతే అదనపు నిధులు కేటాయించి విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే కార్యాలయాన్ని

# సందర్శించిన చండీగఢ్ ప్రెస్ క్లబ్ బృందం



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : చండీగఢ్ ప్రెస్ క్లబ్ ఆఫీస్ బేరర్ల బృందం సోమవారం బషీర్ బాగ్ లోని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టీయూడబ్ల్యూజే) కార్యాలయాన్ని సందర్శించింది. చండీగఢ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుగ్గల్ నేతృత్వంలోని జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయు మాజీ అధ్యక్షుడుకే శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను శ్రీనివాస్ రెడ్డి వారికి వివరించారు. అలాగే జర్నలిస్టుల వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం యూనియన్ చేస్తున్న కృషిని వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా యూనియన్ కార్యకలాపాల పనితీరును వారికి వివరించారు. టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల వివరాలను తెలుసుకొని చండీగఢ్ జర్నలిస్టుల బృందం ప్రశంసించింది. వృత్తిపరంగా నిబద్ధత కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని అభినందించింది. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి వెంట ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

* **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 67 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 46, సర్వే ల్యాండ్స్ 5, వైద్య ఆరోగ్య శాఖ 3, డిఎల్పిఓ 3, మున్సిపాలిటీ 2, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ శాఖ, పంచాయతీ, ఎస్సీ వెల్ఫేర్, కోపరేటివ్, విద్యుత్, స్పెషల్ డిప్యూటీ యూనిట్, విద్య శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జయమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కృతిక, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా అధ్యాపక పోస్టులకు ఎంపిక పరీక్ష



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని ప్రభు త్వ వైద్య కళాశాలలో ప్రొఫెసర్, అసోసి యేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కా న్ఫరెన్స్ హాల్‌లో ఎంపిక పరీక్ష నిర్వహిం చారు. మొత్తం 25 ఒప్పంద అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించ గా,13 దరఖాస్తులు అందగా 10 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. జి ల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎంపిక ప్రక్రియ ప్రత్యక్షంగా పర్యవేక్షించి, నియా మకాలను పూర్తిగా పారదర్శకంగా, ని బంధనలకు అనుగుణంగా చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. నాగమణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆర్.కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పైపు లైన్ లకు శంకుస్థాప



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ తన్వీర్ హుస్సేన్ వార్డులోని కుడ కుడ ఎస్సి కాలనిలో త్రాగునీటి పైపు లైన్ పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజా సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తూ, అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, కొణతం రాజేష్ రెడ్డి,చిలుముల సునీల్ రెడ్డి, బైరు వెంకన్న,పారూక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నాలెడ్జ్ స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడెపల్లి మండల లోని కల్మల చెరువు గ్రామం లో నాలెడ్జ్ స్కూల్ లో బోనాల పండుగ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బొల్లగాని నారాయణమ్మ మాట్లాడుతూ పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు మన ప్రాంతీయ సంస్కృతి, ఆచార వ్యవహారాల పట్ల అవగాహన కల్పించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థుల వేషధారణలు ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు ధరించిన అమ్మవారి అవతారాలు, పోతరాజుల వేషధారణలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో బోనాలను శిరస్సుపై ఎత్తుకొని ఊరేగింపుగా రాగా... శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు మేళాల మోతలు, విద్యార్థుల కోలాటాల నడుమ పాఠశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి, నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వాతి, కళ్యాణి, సంధ్య, అలేఖ్య విద్యార్థులు , బోధనేతర నాగయ్య, మట్టమ్మ తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# గుండాల ఏకలవ్య పాఠశాల ఘటనపై విచారణ చేపట్టాలి

* **జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు జేఏసీ వినతి**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో ఏకలవ్య పాఠశాలలో ఇటీవల బంజారా విద్యార్థులు, ఉపాధ్యాయులపట్ల కోయ వర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి వ్యవహరించిన తీరుపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం జూలూరుపాడుకు విచ్చేసిన హుస్సేన్ నాయక్‌ను జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వీరూ నాయక్ మాట్లాడుతూ బంజారా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి తమ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగంగా తీజ్ ఉత్సవాలు పాఠశాలలో నిర్వహించుకుంటున్న క్రమంలో కోయ వర్గానికి చెందిన డీఈ చెంచు రామకృష్ణ, మరి కొందరు అనుచరులతో కలిసి అడ్డుకున్నారని ఆయనకు వివరించారు. తీజ్ ఉత్సవాల గురించి వివిధ పాఠ్యాంశాల్లో ఉండటంతో పాటు సాంప్రదాయ పండుగలను పాఠశాలల్లో నిర్వహించుకునేందుకు జీవోతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు ఉన్నప్పటికీ కోయ వర్గానికి చెందిన రామకృష్ణ కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగా బంజారాలు నిర్వహించుకుంటున్న వేడుకలను అడ్డుకుని ఘర్షణ వాతావరణాన్ని సృష్టించినారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ ధరావత్ కాన్షీరామ్, ట్రెజరర్ బానోత్ రమేష్, జిల్లా నాయకులు జాటోత్ భరత్, చందర్, మాళోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సునంద రైస్ మిల్లును శాశ్వతంగా తొలగించాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణిలో గరిడేపల్లి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆర్ సరోజ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ ప్రజాఆవాసంలో గల సునంద రైస్ ఇండస్ట్రీస్ వారు ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా ప్రజలకు ఆరోగ్యపరంగా, పొల్యూషన్ పరంగాపరంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇట్టి విషయమై అనేకసార్లు ప్రభుత్వాలకి విన్నవించామని, వారు స్పందించి వెంటనే మిల్లు పై విజిలెన్స్ అధికారులు మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించడం, ప్రభుత్వానికి లెక్కల్లో చూపించని ప్రజాధనం తప్పుడు లెక్కలను గుర్తించి 22 కోట్ల భారీ కుంభకోణానికి పూనుకొని ప్రభుత్వానికి నష్టం కలిగించిన సునంద మిల్లుని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేస్తూ పత్రిక ప్రకటనలో తెలిపారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో,ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని అందరి ఆధ్వర్యంలో ధర్నాలకు ప్రజా ఉద్యమాలకు వెనకాడ బోమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు దూరే వినోద్, గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, జైభీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటే రవి, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, బచ్చలకూరి నాగార్జున, కొత్తపల్లి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# 27 న గ్రామ, వార్డు సభలు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 27 న గ్రామ, వార్డు సభలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పై అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఈ నెల (ఆగస్టు) 27న గ్రామ, వార్డు సభలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు ఈ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాలను తప్పకుండా చదివి వినిపించాలని తెలిపారు. డెత్ కేసులు, షిఫ్టెడ్, డబుల్ ఎంట్రీలు ఏమైనా ఉంటే వాటిని వెంటనే ఏఎస్‌డీ జాబితాలో చేర్చాలని, ఒకవేళ పొరపాటున ఏఎస్‌డీ జాబితాలో వస్తే ఫారం 6 ద్వారా సరిచేయాలని చెప్పారు. ఫారం 6, డిక్లరేషన్ ఫారాలను ముందుగానే సిద్ధం చేసుకుని, ఆయా సభల్లో ఓటర్ల నుంచి దరఖాస్తులుస్వీకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీవో, బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్వైజర్లు అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి ఓటర్ల జాబితా ప్రక్షాళనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ల జాబితాను అందరి ముందు చదివి వినిపించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందే సమాచారం అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పర్యవేక్షకురాలు నలంద ప్రియా, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ప్రజావాణిలో వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో భూభారతి, చేయూత పింఛను, ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వైద్యం, వివిధ శాఖలకు సంబంధించిన 63 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఒకే సమస్యపై దరఖాస్తుదారులు పలుమార్లు అర్జీలు సమర్పించకుండా, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జులపై తీసుకున్న చర్యలపై దరఖాస్తుదారులకు సమాధానాన్ని అందజేయాలన్నారు. అనంతరం సెన్సెస్ హ్యాండ్ బుక్ తయారీతో పాటు, వివిధ శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రా, రాజేశ్వర్, డి.ఆర్.ఓ. స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఇంటలెక్చువల్ సెల్ జిల్లా కన్వీనర్ గా పున్న రవీందర్



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : నల్గొండ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఇంటలెక్చువల్ సెల్ జిల్లా కన్వీనర్ గా రిటైర్ హెడ్మాస్టర్ పున్న రవీందర్ కి నియామక పత్రం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మేధావి వర్గాలను మొత్తం సంఘటితం చేసి జాతీయవాదాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తారని విశ్వసిస్తూ, వారికి అవకాశం కల్పించామని వారి సందర్భంగా తెలియజేశారు రు పున్న రవీందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఇంటలెక్చువల్ సెల్ ను బలోపేతం చేయడానికి తమ వంతుగా కృషి చేస్తానని, సమాజంలో ఉన్నత మేధావి విద్యా వర్గం వారిని సమైక్య పరిస్థితి ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని దేశభక్తిని పెంపొందించే విధంగా ఒక కార్యాచరణ రూపొందించి జిల్లాలో ప్రణాళికబద్ధమైన, కృషి చేస్తానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి నల్గొండ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశమ్, కర్నాటి యాదగిరి ఉట్కూరు వెంకటరెడ్డి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు,బుర్రి నగేష్ యాదవ్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆక్రమణలు తొలగించాలి

**: కోలెపాక సూర్యం**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని నర్మె ట్ట మండల కేంద్రంలో ఎంపీడీఓ,తహసీ ల్దార్, ఈజీఎస్ తదితర ప్రభుత్వ కార్యా లయాల ముందు ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరుతూ కోలెపాక సూ ర్యం సోమవారం నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యా దు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల ఎ దుట ప్రధాన రహదారిపై ప్రైవేట్ వ్యక్తు లు హోటళ్లు, జిరాక్స్ సెంటర్లు తదితర వ్యాపారాలు నిర్వహించడం, నిర్మాణా లు చేపట్టడం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతి రోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు త మ సమస్యల పరిష్కారం కోసం ప్రభు త్వ కార్యాలయాలకు వస్తుంటారని, కా ర్యాలయాల ముందు ఆక్రమణలు ఉం డటంతో ఇబ్బందులు ఎదురవుతున్నా యని తెలిపారు.ఈ ఆక్రమణలను తొల గించి ప్రజలకు సౌకర్యవంతమైన రాక పోకలు కల్పించాలని అధికారులను కోరారు.

# లారీని ఢీకొని యువకుడు మృతి

జనగామ/లింగాల ఘణపురం, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాలఘణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నవాబ్‌పేట బీ. సీ కాలనీ సమీపంలో జాతీయ రహదా రి 365 / బీ పై ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో యు వకుడు మృతి చెందాడు. నిడిగొండ గ్రా మానికి చెందిన మేకల నిఖిత్ కుమార్ సోదరుడు మేకల శివ చైతన్య (25) త న స్నేహితుడు రాకేష్ ద్విచక్ర వాహనం పై వడ్డిచెర్ల లో జరిగిన వివాహానికి వెళ్లి తిరిగి నిడిగొండకు వస్తున్నాడు. ఈ క్ర మంలో తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో నవాబ్‌పేట బీసీ కాలనీ స మీపంలో జాతీయ రహదారిపై ఎలాంటి సూచికలు, జాగ్రత్తలు లేకుండా లారీని నిలిపివేయడంతో చీకటి కారణంగా బైక్ లారీని ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమా దంలో బైక్ పై వెనుక కూర్చున్న శివ చై తన్య తీవ్ర గాయాలపాలై మృతి చెంద గా, బైక్ నడుపుతున్న రాకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి.క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, శివ చైతన్య అప్పటికే మృతి చెందినట్లు వై ద్యులు నిర్ధారించారు. ఘటనపై లింగా ల ఘణపురం పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# బిజెపి పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్ కు సన్మానం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ బిజెపి అధ్యక్షులు గా ఇటీవల ఎన్నికైన బూర మల్సూర్ గౌడ్ ను పట్టణంలోని ఆయన నివాసంలో సోమవారం బిసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుంకర కిరణ్, ముద్దంగుల యాదగిరి, బెజవాడ జగన్ గౌడ్, వెంకన్న గౌడ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. మాటా ఇచ్చారు.. నెరవేర్చారు

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ తన చేతుల మీదుగా ప్రారంభించారు.గత సంవత్సరం మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాల, పంపిణీ కార్యక్రమంలో భాగంగా కేజీబీవీలో చదువుకొనే బాలికలకు తమకు మంచి తాగునీటి సదుపాయం కల్పిస్తూ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఈ రోజు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితి వచ్చినపుడు నా నియోజక వర్గ ప్రజల కోసం మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఎల్ల వేళల అండగా ఉంటుంది అని కోరడం పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తైదర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలనతో పరిష్కరించాలి

*** అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, యువరాజ్ మర్మాట్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం రెండు వేర్వేరు కీలక కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) ద్వారా వెంటనే నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీలతో ప్రతి బుధ, గురువారాల్లో సమావేశాలు ఉంటాయని, ఈ నెల 27న గ్రామాలు, వార్డుల్లో సభలు నిర్వహించి ఓటర్ల జాబితాను చదివి వినిపిస్తూ ఫారం6, 7, 8 దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అనంతరం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, డీఆర్ఓ దాసరి వేణుతో కలిసి బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాల క్యాటరింగ్ బిల్లులు, ఆశా కార్యకర్త తొలగింపు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల బోర్లకు విద్యుత్ సరఫరా, విరాసత్ భూమి హక్కులు, సాగు భూమి పట్టాల మంజూరు వంటి పలు సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో తహసీల్దార్లు రియాజ్ అలీ, సూర్యప్రకాష్‌రావు, కవిత తదితర అధికారులు పాల్గొన్నారు.

## సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం : మోకు కనకా రెడ్డి



జనగామ,ప్రజాస్ఫూర్తి : సీపీఎం సీనియర్ నాయకులు, ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి ఆశ యాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడు తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా కమి టీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రై తులు,కార్మికులు,పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రజా ఉద్యమాలను మ రింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## ఆకస్మిక మరణాలతో విషాదంలో ఉన్న కుటుంబాలకు పరామర్శ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజా స్ఫూర్తి: ఆకస్మిక మరణాలతో విషాదంలో ఉన్న కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రేగొండ మండలం కనపర్తి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తోట వీరన్న తల్లి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అలాగే భూపాలపల్లి పట్టణంలోని 29వ వార్డు సుభాష్ కాలనీకి చెందిన జనగం రాజు తండ్రి జనగం గట్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని సిరికొండ ప్రశాంత్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## లక్ష్మీనగర్‌లో పట్టపగలే చైన్ స్నాచింగ్ యత్నం!



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు లక్ష్మీనగర్‌లో సోమవారం తెల్లవారుజామున చైన్ స్నాచింగ్ యత్నం కలకలం రేపింది. ఉదయం 5.44 గంటల సమయంలో మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లిన చింతకుంట్ల సాంబరెడ్డి, అహల్య దంపతులను దుండగులు వెంబడించారు. మహిళ మెడలోని బంగారు గొలుసును ఓ దుండగుడు లాక్కునేందుకు ప్రయత్నించగా.. అప్రమత్తమైన ఆమె నుంచి గొలుసు జారిపోకపోవడంతో చోరీ యత్నం విఫలమైంది. అనంతరం దుండగుడు సమీపంలోని వీధి చివర బైక్‌పై సిద్ధంగా ఉన్న మరో వ్యక్తితో కలిసి అక్కడి నుంచి పరారైనట్లు స్థానికులు తెలిపారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు కాలనీలోని సీసీ కెమెరాల్లో నమోదైనట్లు తెలుస్తోంది.

**పెరుగుతున్న ఆందోళన..**

గతేడాది ఇదే నెలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనగర్‌లోని ఓ ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటనను 22వ వార్డు కౌన్సిలర్ బుర్ర రమాదేవి-సదానందం గౌడ్ గుర్తుచేశారు. వరుస ఘటనలతో కాలనీవాసులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పెట్రోలింగ్ పెంచాలి**

సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. లక్ష్మీనగర్‌లో తెల్లవారుజామున, రాత్రి వేళల్లో బ్లూకోల్ట్స్, పోలీసు పెట్రోలింగ్‌ను పెంచి ప్రజలకు భద్రత కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులను విజ్ఞప్తి చేశారు.

## శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలలను యాంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో అనుసంధానం చేయవద్దని కోరుతూ జిల్లా సమితి ఆధ్వర్యంలో విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానికి భిన్నంగా వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. జీవో నెంబర్ 97ను రద్దు చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.విద్యార్థులకు నష్టం కలిగించే శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్ ,ఉపాధ్యక్షులు సంజయ్, బండి ప్రియాన్సి, సలిగంటి జైదీప్, మానస తదితరులు పాల్గొన్నారు

## బంజారాలకు ఆదర్శంగా నిలిచిన జేఏసీ

**– తీజ్ వేడుకల ముగింపు కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: బంజారాల పండుగలను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తూ బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆదర్శంగా నిలిచిందని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ప్రారంభమైన తీజ్ వేడుకలు తొమ్మిది రోజులపాటు కొనసాగి ఆదివారం తీజ్ నిమజ్జనంతో ముగిశాయి. కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ గణేష్ మాట్లాడుతూ బంజారాల పండుగలు ఎంతో పురాతనమైనవని, ప్రతీ పండుగకు ఒక చరిత్ర ఉందని, ఇది ప్రతి ఒక్కరు ఆచరించదగ్గ పండుగలని పేర్కొన్నారు. అనంతరం ప్రగతి మైదానం నుంచి ప్రారంభమైన నిమజ్జన ఊరేగింపు రామాటాకీస్ ఏరియా, బస్టాండ్, సూపర్‌బజార్, గణేష్‌టెంపుల్ మీదుగా ముర్రేడు వాగు వరకు కొనసాగింది. ఊరేగింపు సందర్భంగా బంజారాలు సాంప్రదాయ వేషధారణలో నత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. డప్పు నృత్యాలతో కొనసాగిన ఊరేగింపు ముర్రేడు వాగులో తీజ్ నిమజ్జనంతో ముగిసింది. ఊరేగింపు సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ బి.ఎస్. రావు, 19వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ స్వప్న, డాక్టర్ వెంకన్న, డాక్టర్ ఉష, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సపావట్ బాలకృష్ణ, రవి, బాబులాల్, సాధు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు నాయక్, జేఏసీ జిల్లా నాయకులు రమేష్ రాథోడ్, ధరావత్ కాన్షీరామ్, రమేష్, గుగులోత్ భద్రు, గుగులోత్ చందర్, జాటోత్ భరత్, బంజారా కుటుంబాల మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఎంఎ 2.0 రైతులకు నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తిపై అవగాహన




వెదురుకుప్పం, ప్రజాస్ఫూర్తి: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం జక్కిడోనలో సోమవారం ఎంఆర్ఎంఎ 2.0 కార్యక్రమంలో భాగంగా పట్టు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర పట్టు బోర్డు, ప్రాంతీయ విస్తరణ కేంద్రం, పలమనేరుకు చెందిన డా. తంగరోజా కె., సైంటిస్ట్‌బి నిర్వహించారు. జిల్లా సెరికల్చర్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి. వాణి, అసిస్టెంట్ డైరెక్టర్ గీత , ఇతర రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 60 మంది పట్టు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. తంగరోజా మాట్లాడుతూ నాణ్యమైన మల్బరీ ఆకులు ఆరోగ్యకరమైన పట్టుపురుగుల పెంపకం, అధిక దిగుబడి , నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తికి ఎంతో కీలకమని వివరించారు. మల్బరీ తోటల్లో శాఖ సిఫారసు చేసిన పురుగుమందులు, తెగుళ్ల నివారణ మందులను మాత్రమే సిఫారసు చేసిన మోతాదులో వినియోగించాలని రైతులకు సూచించారు.కొత్తగా మల్బరీ తోటలు ఏర్పాటు చేసేటప్పుడు వెడల్పాటి నాటే దూరం పాటించడం ద్వారా మొక్కలకు తగినంత గాలి, సూర్యకాంతి అందడంతో పాటు మెరుగైన మొక్కల పెరుగుదల మరియు తోట నిర్వహణ సాధ్యమవుతుందని వివరించారు. పట్టుపురుగుల పెంపక గదిలో క్రిమిసంహారక శుద్ధి ప్రాముఖ్యతను, పరికరాలను శుభ్రంగా ఉంచాల్సిన అవసరాన్ని వివరించారు.అలాగే పట్టుపురుగుల ఆరోగ్యకరమైన పెరుగుదల, వ్యాధుల నివారణ , నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తి కోసం పెంపక గదిలో సరైన ఉష్ణోగ్రత, సాపేక్ష ఆర్ద్రతను నిరంతరం నిర్వహించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఎంఆర్ఎంఎ 2.0 ద్వారా సూచించిన శాస్త్రీయ పద్ధతులను పాటించి నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తిని పెంచుకోవాలని రైతులకు సూచించారు.

## జిల్లాలో కోతుల బీభత్సం.. వృద్ధురాలిపై దాడి

*** తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామంలో కోతుల గుంపు బీభత్సం సృష్టించింది. గ్రామానికి చెందిన బాలగుని పద్మ (60) అనే వృద్ధురాలు తన ఇంటి ఆరుబయట పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేసింది.ఈ ఘటనలో పద్మకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. కోతుల నుంచి ప్రజలను రక్షించేందుకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

**: మోకు కనకా రెడ్డి**



జనగామ,ప్రజాస్ఫూర్తి : సీపీఎం సీనియ ర్ నాయకులు, ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి ఆశ యాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడు తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. సీపీఎం జిల్లా కమి టీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రై తులు,కార్మికులు,పేదల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రజా ఉద్యమాలను మ రింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతి.. అరగంటలోనే పరిష్కారం

జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజావాణి కార్యక్రమం మరోసారి నిరుపేద కుటుం బానికి భరోసాగా నిలిచింది. బాణాపు రం కాలనీకి చెందిన మహమ్మద్ రఫత్ తన ఏడాది వయసు గల కుమార్తె మ హమ్మద్ అల్ఫియనూర్ పేరు ఆరోగ్యశ్రీ కార్డులో నమోదు కాకపోవడంతో చికిత్సకు ఎదురవుతున్న ఇబ్బందులను సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమా ర్ ఝా దృష్టికి తీసుకువచ్చారు. చిన్నా రి కంటి సమస్యతో బాధపడుతుండగా హైదరాబాద్‌లో శస్త్రచికిత్స అవసరమ ని వైద్యులు సూచించారు. అయితే ఆ రోగ్యశ్రీ కార్డులో పేరు నమోదు కాకపోవ డంతో నిరుపేద కుటుంబం తీవ్ర ఆందో ళనకు గురైంది. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదే శించి, అరగంట వ్యవధిలోనే చిన్నారి పే రు ఆరోగ్యశ్రీ కార్డులో నమోదు అయ్యే లా చర్యలు తీసుకున్నారు. దీంతో ఆరో గ్యశ్రీ ద్వారా చిన్నారికి చికిత్స అందే మార్గం సుగమమైంది. సమస్యను తక్ష ణమే పరిష్కరించిన జిల్లా కలెక్టర్‌కు చి న్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలి పారు. సామాన్య ప్రజల సమస్యల పరి ష్కారానికి ప్రజావాణి సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గౌరవెల్లి రిజర్వాయర్ భూసేకరణకు 250కోట్ల నిధులు మంజూరు

*** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్ నియోజకవర్గంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గౌరవెల్లి రిజర్వాయర్ పనులను పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత తనదేనని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు సోమవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆయన పలు గ్రామాలలో పల్లె పల్లెకు పొన్నం అన్న ప్రజా పాలన అనే కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు .అనంతరం వివిధ పనులకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని ఇందుకోసం ప్రభుత్వం 250 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నద్దే నా లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న డ్రైవర్లు

*** డ్రైవర్ కుటుంబానికి చేయూత**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : మండలంలోని వెలిదండ గ్రామంలో బాధిత కుటుంబానికి డ్రైవర్లు చేయూతనందించి అండగా నిలబడ్డారు. వెలిదండ గ్రామానికి చెందిన డ్రైవర్ గోదాటి సైదులు ఇటీవల విద్యుత్ శాఖ గురై ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబానికి పెద్దను కోల్పోవడం తో ఆ కుటుంబం పెద్ద దిక్కున కూలిపోయింది. దీనిని గమనించిన తోటి డ్రైవర్లు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి డ్రైవర్లు అంతా కలిసి 63 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తోటి డ్రైవర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆపద కాలంలో అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదులు ఆకస్మికంగా మృతి చెందిన తమను తీవ్రంగా కలిసి వేసిందని, ఆయన కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం బాధ్యతగా భావించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్రైవర్లు కొండ సైదులు, ఆంథోనీ కృష్ణ, ఆకుల గోపీచంద్, వేణు, నరసింహ, గోపి, సతీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ రాజేందర్ గౌడ్



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ రాజేందర్ గౌడ్ అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థులు నిర్వహించనున్న ధర్నాకు హాజరై, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ రాజేందర్ గౌడ్ ని వికారాబాద్‌లోని నాయన్దర్ గౌడ్ నివాసంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న తనను ముందస్తుగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం కాకుండా, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పాలిటెక్నిక్ విద్యార్థుల డిమాండ్లను నెరవేర్చి, జీవో నం. 97ను తక్షణమే రద్దు చేయాలని రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.



# వేరొకరి ఇయర్ బడ్స్ వాడుతున్నారా.?

**ఇది తెలిస్తే ఇంకోసారి ఆ జోలికి వెళ్లరు..**

నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ వాడే ప్రతి ఒక్కరి వద్ద బ్లూటూత్ ఇయర్‌ఫోన్స్ లేదా ఇయర్ బడ్స్ కచ్చితంగా ఉంటున్నాయి. ప్రయాణాల్లో ఉన్నప్పుడైనా, ఆఫీసుల్లో పనిచేస్తున్నప్పుడైనా పాటలు వినడానికి లేదా ఫోన్ మాట్లాడటానికి ఇవి ఎంతో సౌకర్యవంతంగా ఉపయోగపడతాయి. అయితే, చాలామంది తమ ఇయర్ బడ్స్ అందుబాటులో లేనప్పుడు లేదా స్నేహితులు పంపిన ఏదైనా ఆడియో వినడానికి వారి ఇయర్ బడ్స్‌ను మార్చుకుని వాడుతుంటారు. ఇలా ఇతరుల బ్లూటూత్ ఇయర్‌ఫోన్స్ లేదా ఇయర్ బడ్స్ వాడటం అనేది అత్యంత ప్రమాదకరమని, ఇది నేరుగా చెవి ఇన్ఫెక్షన్లను కొనితెచ్చుకోవడమేనని వైద్యులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఒకరి ఇయర్ బడ్స్‌ను మరొకరు పంచుకోవడం అనేది తీవ్రమైన అపరిశుభ్రమైన అలవాటు. ఇది ఎంత అసహ్యకరమైన అలవాటంటే, వేరొకరు వేసుకుని చెమట పట్టిన సాక్సులను మనం వేసుకోవడం కంటే కూడా ఘోరమైనదని వైద్యులు పోల్చి చెబుతున్నారు. సాధారణంగా ప్రతి ఒక్కరి చెవి లోపలి భాగంలో కొంత శాతం సహజమైన బ్యాక్టీరియా, వ్యాక్స్, ఫంగస్ ఉంటాయి. ఇవి ఆయా వ్యక్తుల శరీర తత్వానికి అనుగుణంగా ఉంటాయి. అయితే, మనం ఇతరుల ఇయర్ బడ్స్‌ను మన చెవిలో పెట్టుకున్నప్పుడు, వారి చెవిలో ఉండే ఆ ప్రమాదకరమైన బ్యాక్టీరియా, ఫంగస్ కణాలు ఆ ఇయర్ బడ్స్ ద్వారా నేరుగా మన చెవిలోకి ప్రవేశిస్తాయి.

ఇలా ఇతరుల బ్యాక్టీరియా మన చెవిలో చేరడం వల్ల చెవి లోపలి భాగంలో తీవ్రమైన అలర్జీలు, ఇన్ఫెక్షన్లు దారితీస్తాయి. దీనివల్ల చెవిలో భరించలేనంత తీవ్రమైన దురద, విపరీతమైన నొప్పి, చెవిలో నుంచి పసుపు రంగు ద్రవాలు కారడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. సమస్య మరింత తీవ్రమైతే అది వినికిడి లోపానికి కూడా దారితీసే ప్రమాదం ఉందని వైద్యులు అప్రమత్తం చేస్తున్నారు. అందుకే పర్సనల్ హైజీన్లో భాగంగా ఇయర్ బడ్స్ అనేవి కేవలం మీ వ్యక్తిగత అవసరాలకు మాత్రమే పరిమితం కావాలి. 'మీ ఇయర్ బడ్స్‌ను ఎవరికీ ఇవ్వకండి, ఇతరులవి మీరు అస్సలు వాడకండి' అని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో వేరొకరిది వాడాల్సి వచ్చినా లేదా మీ ఇయర్ బడ్స్‌ని ఇతరులు వాడినా.. వాటిని తిరిగి ఉపయోగించే ముందు శానిటైజర్ లిక్విడ్ లేదా ఆల్కహాల్ వైప్స్‌తో పూర్తిగా క్లీన్ చేసిన తర్వాతే వాడటం సురక్షితం.



# నిద్రలేచిన తర్వాత ఎలా గడపాలో తెలుసా?

**హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్స్‌కు చెందిన న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ ఏం చెబుతున్నారంటే.. ఉదయం వేళల్లో కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం ద్వారా శరీరంలోని సిర్కాడియన్ రిథమ్‌ను సమతుల్యం చేసుకోవచ్చు. దీంతో శరీరం సహజమైన శక్తిని పొందడమే కాకుండా, మెరుగైన నిద్ర కూడా లభిస్తుంది.**

ఉదయాన్నే సూర్యరశ్మిని ఆస్వాదించండి

నిద్రలేచిన 30 నుంచి 60 నిమిషాలలోపు కనీసం 10 నుంచి 20 నిమిషాల పాటు సహజ సూర్య కాంతిలో గడపాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది శరీరంలో కార్టిసాల్ హార్మోన్ సమతుల్యంగా విడుదల కావడానికి సహాయపడుతుంది. ఫలితంగా రోజంతా ఉత్సాహంగా, చురుకుగా ఉండగలుగుతారు.

**నిద్రలేవగానే కాఫీకి దూరంగా ఉండండి**

చాలామంది నిద్రలేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు కలిగి ఉంటారు. అయితే శరీరం సహజంగా మేల్కొనే ప్రక్రియకు సమయం ఇవ్వడం అవసరం. అందుకే కనీసం 60 నుంచి 90 నిమిషాల తర్వాత కాఫీ లేదా టీ తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

**ముందుగా నీళ్లు తాగండి**

రాత్రంతా నిద్రపోవడం వల్ల శరీరంలో కొంత మేర నీటి లోపం ఏర్పడుతుంది. అందువల్ల ఉదయం లేవగానే సుమారు 500 మిల్లీలీటర్ల నీరు తాగడం ద్వారా శరీరానికి తేమను అందించవచ్చు. ఇది జీవక్రియలను చురుకుగా చేయడంలో కూడా సహాయపడుతుంది.

**తేలికపాటి వ్యాయామం చేయండి**

ఉదయం కొద్దిసేపు నడవడం, ఒళ్ళు విరుచుకోవడం లేదా తేలికపాటి స్ట్రెచింగ్ చేయడం ద్వారా శరీరం చురుకుదనాన్ని పొందుతుంది. ఇది మెదడుకు రోజు ప్రారంభమైందనే సంకేతాన్ని పంపి ఏకాగ్రత, శక్తిని పెంచుతుంది. నిద్రలేవగానే సోషల్ మీడియా, మెసేజ్‌లు లేదా ఈమెయిల్స్ చూడడం వల్ల ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అందువల్ల ఉదయం మొదటి గంటలో మొబైల్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించడం మంచిది.

**స్నూజ్ బటన్ నొక్కకండి**

అలారం మోగిన ప్రతిసారి స్నూజ్ బటన్ నొక్కడం వల్ల మెదడు మళ్లీ నిద్రలోకి వెళ్లే ప్రయత్నం చేస్తుంది. దీంతో అలసట, నీరసం పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి అలారం మోగగానే లేవడం ఉత్తమం.

**పోషకాలు ఉన్న అల్పాహారం తీసుకోండి**

ఉదయం అల్పాహారం రోజంతా శక్తిని అందించే ముఖ్యమైన భోజనం. అధిక చక్కెర కలిగిన ఆహారాలకు బదులుగా ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి అందుతుంది.

**ఆరోగ్యకరమైన ఉదయమే ఆరోగ్యకరమైన రోజుకు పునాది**

ఉదయం వేళల్లో ఈ సాధారణ అలవాట్లను పాటించడం ద్వారా శరీర ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, మంచి నిద్ర కూడా పొందవచ్చు. చిన్న మార్పులతో పెద్ద ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే ప్రతి రోజును ఆరోగ్యకరమైన ఉదయంతో ప్రారంభించడం అవసరం.



# ఫుల్ ప్రోటీన్ తో అందరికి నచ్చే ఎనర్జీ డ్రింక్..

**రోజూ ఉదయాన్నే తీసుకున్నారంటే తిరుగులేని ఆరోగ్యం మీ సొంతం!**

ఇటీవలి కాలంలో మఖానా ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. వీటిని కేవలం విడిగా వేయించుకుని తినడమే కాకుండా, పాలల్లో నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరానికి రెట్టింపు పోషకాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెప్తున్నారు. పాలల్లో నానబెట్టిన మఖానా తినడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు, వాటిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తప్పక తెలుసుకోవాలి.

నేటి కాలంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి రకరకాల ఆహారాలు తింటారు. కొందరు తమ ఆహారంలో మఖానాను కూడా చేర్చుకుంటారు. ఇటీవలి కాలంలో మఖానా..తామర గింజలు లేదా ఫాక్స్ నట్స్ అనేది ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యానికి పోషకమైన మఖానా, సహజంగా శరీరాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. అందుకే మఖానాను పోషకాల గనిగా పరిగణిస్తారు. మఖానా తినడం వల్ల బలహీనమైన ఎముకలకు శక్తి లభిస్తుంది. వీటిని కేవలం విడిగా వేయించుకుని తినడమే కాకుండా, పాలల్లో నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరానికి రెట్టింపు పోషకాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పాలల్లో నానబెట్టిన మఖానా తినడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

**ఎముకలు, కండరాల బలం:**

మఖానా, పాలు రెండింటిలోనూ కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను, పళ్ళను దృఢంగా ఉంచడమే కాకుండా ఆస్టియోపోరోసిస్ (ఎముకల బలహీనత) ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే, ఇందులోని హైప్రోటీన్ కండరాల పెరుగుదలకు, కణజాలాల మరమ్మత్తుకు ఎంతగానో తోడ్పడుతుంది.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:**

మఖానాలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి పాలలోని అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో కలిసి శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీనివల్ల సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరం సురక్షితంగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి మేలు:**

మఖానాలో కొలెస్ట్రాల్, సోడియం శాతాలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది రక్తపోటును (బిపి) అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. పాలతో కలిసి ఇది గుండె పనితీరును మెరుగుపరిచి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుపడుతుంది:**

మఖానాలో ఉండే పీచు పదార్థం (ఫైబర్) మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. పాలు జీర్ణవ్యవస్థను ప్రశాంతంగా ఉంచి, ప్రేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తాయి. ఇది శరీర మెటబాలిజంను కూడా పెంచుతుంది.

**బరువు తగ్గడానికి, చర్మ సౌందర్యానికి:**

ఈ ఆహారం తిన్న తర్వాత ఎక్కువ సమయం ఆకలి వేయకుండా కడుపు నిండుగా ఉన్న అనుభూతి కలుగుతుంది. దీనివల్ల అనవసరమైన క్రేవింగ్స్ తగ్గి, బరువు సులభంగా అదుపులోకి వస్తుంది. అలాగే, మఖానాలోని యాంటీ ఏజింగ్ గుణాలు, పాలలోని హైడ్రేటింగ్ గుణాలు కలిసి ముడతలను తగ్గించి, చర్మాన్ని ప్రకాశవంతంగా, యవ్వనంగా ఉంచుతాయి.

**కిడ్నీల ఆరోగ్యానికి రక్షణ:**

మఖానా సహజ డిటాక్సిఫైయర్‌గా పనిచేసి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. పాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతూ, మూత్రపిండాలు (కిడ్నీలు) ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తాయి. పోషకాల గని అయిన ఈ నానబెట్టిన మఖానాను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా పూర్తి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు.



# MOVIE TIME



## ప్రేయసిని పెళ్లాడిన ప్రిన్స్

టాలీవుడ్ హీరో ప్రిన్స్ ఓ ఇంటివాడయ్యారు. ప్రియురాలు సాయి ప్రతిమ మాచిరాజుతో ఏడడుగులు వేశాడు. న్యూజిలాండ్‌లో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు ప్రిన్స్, సాయి మాచిరాజు కుటుంబసభ్యులతో పాటు కొద్ది మంది సన్నిహితులు హాజరయ్యారు. తెలుగు సంప్రదాయ పద్ధతిలో వీరి పెళ్లి వేడుకలు జరిగాయి. గతేడాది ప్రేమలో పడగా పెద్దల అంగీకారంతో ఈ జంట ఒక్కటైనట్లు సన్నిహితులు చెబుతున్నారు. కాగా ప్రిన్స్ పెళ్లి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తేజ దర్శకత్వంలో రూపొందిన నీకు నాకు డాష్ డాష్ మూవీతో హీరోగా ప్రిన్స్ టాలీవుడ్‌లోకి అడుగుపెట్టాడు. మారుతి దర్శకత్వంలో రూపొందిన బస్‌స్టాప్‌తో సక్సెస్ అందుకున్నాడు.

## ఎంగేజ్‌మెంట్ వేడుకలో నేషనల్ క్రష్

గాయం కారణంగా విశ్రాంతిలో ఉన్న రష్మిక మందన్న ఫస్ట్ టైమ్ ఓ పెళ్లి వేడుకలో భర్త విజయ్ దేవరకొండతో కలిసి సందడి చేసింది. టాలీవుడ్ నిర్మాత నిరంజర్ రెడ్డి తనయుడి ఎంగేజ్‌మెంట్ వేడుక ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులందరూ పాల్గొనగా విజయ్, రష్మిక స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. విజయ్ బ్లాక్ కలర్ సూట్‌లో, రష్మిక బ్లాక్ హాఫ్ శారీలో కనిపించారు. వీరి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్నాయి. రష్మిక ఈజ్ బ్యాక్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతోన్నారు. మేడ్ ఫర్ ఈచ్ అదర్ అని మరికొందరు అంటున్నారు. కాగా సెప్టెంబర్ మూడో వారం నుంచి రష్మిక తిరిగి షూటింగ్‌లలో పాల్గొననున్నట్లు సమాచారం.



## ఏంటా దుస్తులు?

- కృతి.. రాఖీ యాడ్‌లో దరించిన వాటిపై నెటిజన్ల ట్రోల్

బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్‌పై నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఇటీవల ఆమె రక్షాబంధన్‌కు సంబంధించిన యాడ్‌లో నటించింది. ఇందులో ఆమె ధరించిన దుస్తులు తీవ్ర అభ్యంత రకరంగా ఉన్నాయంటూ పలువురు నెటి జన్లు మండిపడుతున్నారు. ఈ ప్రకటనలో కృతి తన సోదరుడికి రాఖీ కట్టడంతోపాటు తన పెంపుడు కుక్కకు రాఖీ కడుతున్నట్లు చూపించారు. ఇందులో ఆమె ధరించిన బ్రాలెట్ తరహా బ్లౌజ్, కేప్, డ్రేప్డ్ స్కర్ట్‌తో కూడిన డ్రెస్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏంటా దుస్తులు? పూజా పళ్లెం ఎక్కడ? అంటూ ట్రోల్ చేశారు. సంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో కృతి ధరించిన దుస్తులు సరికావంటూ మండిపడుతున్నారు.



## రాకాలో లేడీ విలన్‌గా..

ఓ సినిమాలో ఒకరు లేదంటే ఇద్దరు హీరోయిన్లు ఉండటం కామన్. కానీ ఇప్పుడు ఈ ట్రెండ్‌ను స్టార్ హీరోలు తిరగరాస్తున్నారు. ఒకే సినిమాలో నలుగురైదుగురు ముద్దుగుమ్మలతో రొమాన్స్ చేస్తోన్నారు. అల్లు అర్జున్ రాకాలో దీపికా పదుకోణ్‌తో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కథానాయికలుగా కనిపించబోతున్నారు. తాజాగా వీరితో పాటు మరో మలయాళ బ్యూటీ రాకాలో అడుగుపెట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐశ్వర్య లక్ష్మి రాకాలో ఓ కీలక పాత్రలో నటించనున్నట్లు సోషల్ మీడియాలో రూమర్లు వినిపిస్తున్నాయి. హీరోయిన్‌గా కాకుండా విలన్‌గా ఈ సినిమాతో ఐశ్వర్య లక్ష్మి ఆడియెన్స్‌ను సర్‌ప్రైజ్ చేయబోతున్నట్లు చెబుతున్నారు. కంప్లీట్ నెగెటివ్ షేడ్స్‌లో ఈ బ్యూటీ క్యారెక్టర్ సాగనుందని అంటున్నారు. డైరెక్టర్ అట్లీ పాత్రను డిజైన్ చేసిన తీరు నచ్చడంతో ఐశ్వర్య లక్ష్మి ఈ సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.



## ప్రేమలో పడిన సారా అర్జున్?

ధురంధర్ హీరోయిన్ సారా అర్జున్ ప్రేమలో పడినట్లు బాలీవుడ్ వర్గాల్లో పుకార్లు షికారు చేస్తున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో తమ్ముడితో ఈ బ్యూటీ డేటింగ్ చేస్తున్నట్లు సమాచారం. ధురంధర్ సినిమాతో హీరోయిన్‌గా హిందీ ఇండస్ట్రీకి పరిచయమైంది సారా అర్జున్. ధురంధర్ సీక్వెల్‌లోనూ కథానాయికగా కనిపించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడంతో హిందీ సినీ పరిశ్రమలో ఈ అమ్మడి పేరు మారుమోగింది. పలువురు అగ్ర దర్శకులు, హీరోలు సారా అర్జున్‌తో సినిమాలు చేసేందుకు ఆసక్తిని చూపుతున్నారు. స్టార్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీతో ఓ బయోపిక్‌కు సారా అర్జున్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాగా షాహిద్ కపూర్ తమ్ముడు ఇషాన్ కట్టర్‌తో సారా పీకల్లోతు ప్రేమలో మునిగినట్లు రూమర్లు వినిపిస్తోన్నాయి. ఇటీవలే వీరిద్దరు కలిసి ఓ యాడ్ ఫిల్మ్‌లో కలిసి నటించారు. ఆ టైమ్‌లోనే ఇద్దరి మధ్య మొదలైన పరిచయం ప్రేమగా మారినట్లు సమాచారం. యాడ్ ఫిల్మ్ షూటింగ్ వర్కింగ్ వీడియోను మేకర్స్ ఇటీవల రిలీజ్ చేశారు. ఇందులో ఇషాన్, సారా అర్జున్ చాలా సన్నిహితంగా కనిపించారు. వారిద్దరి బాండింగ్ చూసిన చాలా మంది డేటింగ్ రూమర్లు నిజమేనని అంటున్నారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.